# గడుసైనపాప

[గతసంచికతరువాయి]

ఊఁ! ఎక్కడ కొచ్చినా వెధవ సాధింపూ, మీరూనూ!

అబ్బ! మళ్ళీ మొదలుపెట్టావూ! ఇంతకీ అమ్మాయి సంగతి ఏమైంది చెప్పుదూ!

అదే నే చెప్ప బోతూండగానే మొదలుపెట్టారుగా మీ పంచాంగం చదవడం! మీ అమ్మాయికి ఆడపిల్ల పుట్టిందండి... మళ్ళీ...దిగాలుగా లలితమ్మ.

ఆ! పోనిద్దూ! ఏపిల్లయితేనేం ఇంతకీ పిల్ల అమ్మాయికులాసాగా ఉన్నారా? లేదా!(అదీ కొశ్చన్)

సరే! ఇదుగోఫ్లాస్కు తీసుకో! అందులో కాఫీఉంది. పిల్లలు ఒక్కళ్ళూ ఇంట్లోఉన్నారు. నేనింటికెళ్ళొస్తా!

పిల్లలందరిని తీసుకొనిరేపు ప్రొద్దునవొస్తా!

'ఆ,!అమ్మాయి,పాపసుఖంగానే ఉన్నారు. అయినా అలా మాట్లాడుతారేమిటీ! నేనేదో ఆడపిల్ల పుట్టిందని గొడవ చేసినట్లు.

'వోయి! వోయి! మళ్ళీ మొదలెట్టావా! రాత్రి భాగోతం! నేను వెళ్ళొస్తా!

'ఊఁ, సరే'

'యేవండోయ్! ఇదుగోమాట

'అబ్బ! ఏమిటే!

'ఇదుగో చూడండి! అల్లుడికి ఒక టెలిగ్రాం ఇయ్యండి. ఆ మర్చిపోయాను. వియ్యంకుల వారికి కూడా ఒకకార్డుముక్క పడయ్యండి. ఆ తరువాత వెంటనే తెలియజేయలేదని తూర్పారబట్టి, తిరగట్లో విసరేస్తుంది.

'ఇదిగో! నీ బుద్ధి పోనిచ్చావు గాదు! ఇద్దరికీ టెలిగ్రాం ఇస్తే పోదు.'

ఓయబ్బో! అయితేఇచ్చుకోండి. అంటూ మూతిఅష్టవంకర తిప్పింది.

'అబ్బ! పంబాగాతిప్పావే తల్లీ! అంటూ రామకృష్ణయ్య కారు (స్టార్టు చేసాడు)వద్దకుకువెళ్ళాడు.

కారు పోర్టుకోలో ఆగింది.

కుమారి జె. అరవింద

నాన్నగారు! నాన్నగారు! అబ్బాయా! అమ్మాయా! అంటూ రెండవ కూతురు రేణూ పరుగెత్తు కుంటూ వచ్చింది.

ఆయన తాపీగా వాలుకుర్చీలో కూర్చున్నారు. ఇంతరాత్రి వరకు వాళ్ళు మేల్కొని ఉన్నారబ్బా! అంటూ ఆశ్చర్యపోయారు.

అబ్బ! పాప ఎలాఉంది నాన్నా! అక్కయ్య పోలికా! బావపోలికా! తెల్లగాఉందా! నల్లగాఉందా! లేకపోతే చామన ఛాయలోఉందా! నాన్నా బావగారి కళ్ళొచ్చాయా! అక్కయ్య కళ్ళులా ఉన్నాయా! అబ్బ బావగారి కళ్ళొస్తేనే బావుండు. చాలా పెద్దవిగా ఉంటాయి. అక్కయ్య కళ్ళు కొంచెంచిన్నవి. నాన్నా! పాప పొడుగ్గా ఉందా! పొట్టిగాఉందా! జుట్టెలా ఉంది· ఒత్తుగా నల్లగాఉందా? అని ఆపిం ఆపింది రేణు. లేక బాల్డ్ హెడ్డా!' అంటూ అరుణ్ వచ్చాడు. రేణుత ర్వాతవాడు. ఇంగ్లీషులో బాగా మాట్లాడుతాడు. అడ్డమైన ఇంగ్లీషు పుస్తకాలు చదివేస్తూవుంటాడు. కామన్‌సెన్స్ శూన్యం. డాడీ కళ్ళెలా ఉన్నాయి. మనవాళ్ళ కళ్ళులాగా నల్లగా devilsకున్నట్లుఉన్నాయా! (నల్లటిగుడ్డెఅందంఇస్తాయంటేననేమిరా కాదంటాండు) లేకపోతే (bluish) బ్లూయిష్‌గా లేక బ్రౌనిష్ గా ఉన్నాయా!

మనవెలావున్నాయిరా శుతా! అన్నారు రామకృష్ణయ్య నవ్వుతూ.

డాడీ యు ఆర్ ఇన్‌సల్టింగ్ మి. ఏదో బ్రదరిన్‌లా పారిన్ గారెన్ వెళ్ళొచ్చారుఏమైనా ఆపోలికలు వచ్చాయోమోనని అడుగుతున్నాను. ఛీ ఇండియన్సు అందరూ ఇంతే! ఆల్‌వేస్ అన్నిమిస్ అండర్‌స్టాండ్ చేసుకుంటూరు. అంటూ అవతలికి జారుకున్నాడు.

రామకృష్ణయ్య అప్పుడు తాపీగా రేణువైపు తిరిగి 'అమ్మాయి!' ఇలా రా! అన్నారు.

రేణు వచ్చి నిలుచుంది.

అక్కయ్యకు ఆడపిల్ల పుట్టింది. ఇంకా నేను పాపని చూడలేదు. అందరం కలిసి రేపు వెడదాము. నీవు నన్నడిగిన ప్రశ్నలన్నింటిని

[తరువాయి 15వ పుటలో]

ఆవేశంతో చెప్తున్న ఇందిర ఆయాసంతో క్షణకాల మాగింది. ఆమె మనోనేత్రం ముందు కన్నీళ్ళతో విషాదంగా నిల్చున్న ప్రభవదనమే గోచరిస్తూంది.

"రాజా! స్త్రీకైనా పురుషునికైనా శీలంఅనేది అమూల్యమైనది. శీలంచెడిన పురుషుడు కాని స్త్రీ కాని న్యాయరీత్యా వివాహానికే అనర్హులు! కాని ఈసంఘం పక్షపాతరహితమైనది పురుషుడు శీలం నాశనంచేసుకొని విచ్చలవిడిగా సంచరిస్తున్న మౌనంగాచూస్తుంటుందే కాని సరియైన శిక్ష విధించదు. అదే పొరబాటువలన స్త్రీకాలుజారితే వికటంగా నవ్వుతూ కాకిలాపొడిచి రాబందులా పీక్కుతింటుంది. అంతేకాక ఆమెజీవితం నాశనంచేసి కసి తీర్చుకుంటుంది అటువంటి పురుషులవలనే స్త్రీలు అధోగతిపాలయి అక్కడక్కడ పతితలగా, వేశ్యలగా దర్శనమిస్తుంటారు. వారావిధంగా మారిపోవటానికి ఎవరు కారణమో యోచించు. రాజా! స్త్రీ కాని పురుషునికి కాని తన శీలంపైన పవిత్రభావం ఉంటేనే ఉత్తమవ్యక్తిగా రాణిస్తాడు. స్త్రీ కాని, పురుషునికి కాని ఆత్మవిమర్శనఅత్యవసరం. తెలిసో తెలియకో తప్పులు చేస్తూ ఇన్నాళ్ళూ వృద్ధుడైన ఆయనను క్షోభింపచేసావు. ఈ చరమదశలో ఆ ప్రాణానికి కొంతయినా శాంతిని కల్గించలేకపోయావు. ఈనాటికైనా చేసిన తప్పును గుర్తించి ఆయన మనసుకు శాంతిని కల్గించి అమాయకురాలైన ప్రభనుచేబట్టు" అంది, ఇందిర ఆమె వంకచూస్తూ ఆలోచిస్తూండిపోయాడు రాజా కొన్ని క్షణాలు బరువుగా గడిచాయి ఆతని సమాధానానికి ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. ఇందిర, రఘునాథ్ రావ్ గారలు.

"రాజా! నీ సమాధానంతోనే ప్రభ జీవితం ఆధారపడిఉంది. ఆ అమాయకురాలికి ద్రోహం చేయకు." ఆవేదనతో అంది. రఘునాథ్ రావ్ గారు దీనంగా రాజీవంక చూచారు. ఆ చూపులోనే; తన భావాన్ని చూచాయగా వ్యక్తపరిచారు, రాజా పలుకలేదు. అతని నుంచి, ఆశించినవిధంగా జవాబు రాకపోవటంతో ఇందిర క్రుంగిపోయింది.

"రాజా! నీ హృదయం యింత కఠినమనుకోలేదు· ప్రభ మరణాన్నే నీవు చూడాలనుకుంటే ..... ఆవేదనతో తిరిగి "పరువు ప్రతిష్టలే ప్రాణంగల ప్రసాద్ సరోజలు ఈ విఘాతానికి నిలువలేక తమ ప్రాణాలను బలిచేస్తే నీకు తృప్తికల్గుతుందా? నీనుంచి ఒక కుటుంబం యిలా నాశనంకావటం నీకు ఆనందమా? చెప్పు...... రాజా...... చెప్పు." అంది. మనిషిలో మంచిఅనేది ఉన్నప్పటికీ కొన్ని పరిస్థితుల వలననూ, చెడు స్నేహితుల ప్రభావం వలనను మంచిని మరుగు పరచుకొని చెడుగా చెలామణీ అవుతారు. కాని తిరిగి ఏనాటికైనా ఒకవ్యక్తిద్వారా తమ తప్పులు విని తనను గూర్చి లోకం ఏమనుకుంటుందో వినగల్గితే పశ్చాత్తాపంతో దగ్ధమౌతారు. రాజాకూడా అదేస్థితిలో ఉన్నాడు అతనిలో ఆవేదన పొంగుతూంది. ఇందిర చివరిమాటలు అతని హృదయాన్ని చీల్చాయి

"అ...మ్మా! ఆ మాట తిరిగిఅని నన్ను చిత్రవధ చేయకండి." తడిరెప్పలను పైకెత్తి అన్నాడు

ఇందిర కనుపాపలు చిత్రంగా మెరిసాయి. రఘునాథ్ రావ్ గారి ఆనందం ఉరకలువేసింది ఎన్నాళ్ళకో ఆయన వదనంలో తిరిగి ప్రశాంతత అలుముకుంది

''చూడండి యిన్నాళ్ళనుంచి అజ్ఞానంలో ఎన్నో తప్పులు చేసాను. చేసిన తప్పులను గుర్తించుకోగల్గాను. నేను మానవత్వం ఉన్న మనిషినే నమ్మా, నాలోనూ పాపభీతి, దయలేకపోలేదు· కాని అవి మూర్ఖత్వంలో మరుగునపడిపోయాయి." క్షణంఆపి రాజా తిరిగి వణికేస్వరంతో... "అమాయకు ప్రభ శీలాన్ని వంచనచేసి అపహరించాను. నాపాతికేళ్ళ జీవితంలోనూ ఎందరో స్త్రీలను చూచాను ప్రభవంటి ఉత్తమస్త్రీని చూడలేదు. ఆమె తన శీలంతో పాటు తన సర్వస్వాన్ని నాకే అర్పణచేసింది అటువంటి ఉత్తమస్త్రీని వంచనచేస్తే నాకేజన్మలోనూ పుట్టగతు లుండవు ప్రభను తప్పక స్వీకరిస్తాను" అన్నాడు.

ఇందిర నేత్రాలనుంచి కన్నీరురాలి నేలనంటాయి

"నిజంగానా? రాజా?" నమ్మలేనట్టు అంది

"అవును ఇకనుంచి పరస్త్రీని కూడా కన్నెత్తిచూడను త్రాగుడు కూడా మానివేయటానికి ప్రయత్నిస్తాను." ప్రభను అన్ని విధాలా సుఖపెట్టటానికి ప్రయత్నిస్తాను· అన్నాడు. ఇందిర వదనం వికసించింది. రఘునాథ్ రావ్ గారు లేచి పుత్రుని హృదయానికి హత్తుకొని "ఎంత చల్లనిమాట అన్నావు బాబూ. ఈమాటకోసమే యిన్నాళ్ళూ ఎదురు చూచాను కాని దేనికైనా కాలం అనేది ఒకటిఉంది. ఆ కాలం కోసమే మనం ఎదురుచూడాలి యిప్పటికైనా నీవు మారావు. అదేచాలు," తన్మయత్వంతో అన్నారు

''మావయ్యగారూ రాజా స్వతాహాగా చాలామంచివాడే. కాని చెడు స్నేహితుల ప్రభావంచేతను, అతిగారాబంవల్లను అలా ప్రవర్తించాడు తురంగము ఎంత మంచిదైనప్పటికీ పోతుంది కదా యని పూర్తిగా వదిలివేయకూడదు. దానిని సక్రమమైన మార్గంలోనికి మళ్ళించాలి. మీరు పొరబడ్డారు.

రాజా తెలివైన నవాశని పూర్తి స్వాతంత్రం ఇచ్చారు. అది అతను నిరర్థకం చేసుకున్నాడు. ఈ నాటికైనా (నాసహోధ్యాయి) కాబోయేమరిది పూర్తిగా మారిపోతున్నందుకు చాలాఆనందంగా ఉంది.'' అంది.

"వొదినెగారూ. ఒక్క మాట. మార్పు అనేది ఏ వస్తువులో కాని, వ్యక్తిలో కాని ఒక్కసారిగా రాదు. క్రమేపి మార్పు కల్గుతుంది. బంగారు ముడిలోహాన్ని కరిగించి నిదానంగా నగలుచేసి మార్పుతెచ్చినట్టుగా, నేను కూడా నిదానంగా నాదురలవాట్లను మార్చుకుంటాను మరి......" ఆవేదనలో అన్నాడు.

నిజం చెప్పావు?" నిట్టూర్చి అంది, ఇందిర. ఆ ఇల్లు తిరిగి ఎన్నాళ్ళకో కళకళ లాడింది ఇందిర ఛలోక్తులతో, రాజా చిఱునవ్వులతో రఘునాథ్ రావ్ గారి మాటలతో విందు భోజనం ముగిసింది. ఆనంద భరిత హృదయాలతో నిండుమనసులతో తాంబూలం పుచ్చుకోవటానికి బయలుదేరారు, ముగ్గురు.

అందమైన పుష్పం వికసించి, సౌరభం వెదజల్లుతూ వచ్చిపోయే వారి వంక తన ఆకర్షణను సుగంధాన్ని వెదజల్లుతూంది. సుందరం సుగంధయుక్తం అయిన ఆకుసుమంపై రెండు కళ్ళు పడినాడు. అంతే! వెను వెంటనే ఆవ్యక్తి శీఘ్రంగా వచ్చి నాజూకుగా కొమ్మకు వ్రేలాడుతున్న ఆకుసుమాన్ని కాంతతో కోసి ఆత్రుతగా ఆఘ్రాణించాడు తన ఇచ్ఛానుసారం నిలిపివేసి ఆనందం తీర్చుకున్నాడు. తత్ఫలితంగా కొన్ని క్షణాలకు ఆకుసుమం తన సౌరభమనే శీలాన్ని గోల్పోయి కళావిహీనమైంది వెంటనే అతను వాడిన కుసుమాన్ని అసహ్యంతో పరికించి కోపంగా నేలకు గిరాటువేసి పెద్దపెద్ద అంగలువేస్తూ వికటంగా నవ్వుతూ ముందుకు సాగిపోయాడు. తనఆచేతనాశక్తికి వగుస్తూ కుసుమం మట్టిలో కలిసిపోయింది. పశ్చాత్తాప హృదయంతో పరివర్తన గల్గి పుష్పాన్ని వెదుకుతూవస్తాడు. ఆపుష్పం లభించదు. అప్పుడు నిరాశ, ఆవేదనలతో విలపిస్తాడు. కాని ప్రయోజనం శూన్యం. రాజాకూడా అదేపరిస్థితిని ఎదుర్కొన్నాడు. తోబుట్టువు కాకపోయినా స్వంతసోదరిలా ప్రాణపదంగా ప్రేమించిన ప్రభను పసుపుబట్టలతో చూడాలనే బలీయమైన కోర్కెతో, పరివర్తన గల్గిన రాజాను వెంటబెట్టుకొని ప్రభగదిలో అడుగుపెట్టింది, ఇందిర.

ప్రభ ఇంతసాహసానికి పాల్పడుటకు కారణమత నేనని కుములిపోతున్నాడు ప్రసాద్. కొన్ని గంటలలో తన ప్రాణాలు అనంత వాయువుల్లో లీనమౌతాయని గుర్తించిన ప్రభ అందరి రాకకోసం నిరీక్షిస్తూంది, తన అవసరం లేదని గుర్తించిన డాక్టర్ బయటదారి పట్టాడు.

అందరిమధ్య భారంగా నిమిషాలు దొర్లిపోతున్నాయి.

మూసిననేత్రాలు అతియత్నంమీద తెరిచింది ఎదురుగా మున్న రాజా, ఇందిరలు ప్రభదృష్టికి అగుపించారు. అంతవ్యథలో కూడా ఆమెవదనం కళకళ లాడింది నీరసంగా

"వచ్చావా? రాజా!" అంది.

"వచ్చాను. ప్రభా వచ్చాను ఈ వంచకుడిని...... నీచుని క్షమించు" ఉద్వేగంతో అన్నాడు.

"అంతమాటనకు రాజా! చేసిన తప్పుకు పశ్చాత్తాపం కల్గించేవే, పరివర్తన హృదయంతో వచ్చావు అంతే చాలు, నీపశ్చాత్తాపమే నిన్ను క్షమించివేసింది" విషాదంగా నవ్వి తిరిగి "రాజా! యిలారా కూర్చో నేనిక జీవించను యివన్నీ మరిచి జీవితంలో ఒక మంచి సహృదయురాలిని చేబట్టి నీ జీవితాన్ని సార్థకమే గావించుకో", అంటూపలికింది, ప్రభ.

రాజామౌనంగావింటూ ప్రభ విశాల నయనాలలోనికి చూస్తున్నాడు. అతనిలో ఆవేదనసుళ్ళు తిరుగుతూంది. ఏదో మాట్లాడాలని యత్నించాడు కాని అధరాలు కదలలేకపోయాయి. మౌనంగా మనసులోనే రోధిస్తూండిపోయాడు. ఇందిర విలపిస్తూ ప్రభదగ్గరగా వచ్చి, ఆమె హృదయంపై తలాన్చి "ప్రభా ఎందుకింత అఘాయిత్యానికి పాల్పడినావు? నీవు కలకాలం సుమంగళిగా వర్ధిల్లాలనే నా ఆశను ఎందుకిలా అడియాసను చేసావు, చెప్పుచెల్లీ... చెప్పు" ఆవేదనతో కంఠం బొంగురుపోయింది.

"అక్కా ఎందుకిలా వేదన చెందుతున్నావు? నీ కోరిక నాకు తెలుసు. కాని విధివక్రించటం వలన, నీ ఆశ అడియాసఅయింది. అందుకు క్షమించు". అంది ఇందిర మౌనందాల్చింది.

"అక్కా" మనోహరంగా సంబోధించింది ప్రభావతి- ఆపిలుపుకు ఇందిర హృదయం పులకించిపోయింది.

"ఈ జీవితాలు బహుచిత్రమైనవి. ఎవరెవరి జీవితాలెలా మలుపులు మళ్లుతుంటాయో చెప్పలేము- కొందరికి జీవితాలు వికసించిన పుష్పంలాఉంటే, మరికొందరికి సౌరభం వెదజల్లే కుసుమంలా ఉంటాయి- కాని కొందరి నిర్భాగ్యులకు జీవితం వాడిన కుసుమంలా నిర్జీవంగా ఉంటుంది- అటువంటి స్థితిలో ఏంచేయాలో పాలుపోని కొందరభాగ్యులు జీవితాన్ని విధికే అర్పణచేస్తారు- నేను అంతే" భావగర్భితంగా అంది, ప్రభ-

ఇందిర నిట్టూరుస్తూ........

"చెల్లీ ఏమైనా నీవు తొందరపడ్డావు- నీ వివాహం చూడాలనే నా

[14 వ పుటలో చూడండి]

[11 వ పుట నుండి]

కోటి కోరికలకు విఘ్నం కల్గించావు- నా జీవితంలో ఏ ఒక్క ఆనందం లభ్యం కాకపోయినా నేను ఖేదపడలేదు- కాని ఈనాడు నేనే దైతే మనసా కోరుకున్నానో అదే దూరమైంది- ఇప్పుడు నేననుభవిస్తున్న బాధ వర్ణనాతీతం" అంది-

"చూడక్కా నీకోరిక కాదనను- మనం అనుకున్నవన్నీ అనుకున్నట్టుగానే జరిగిపోతే ఇక విధితో బహుశా ప్రమేయమే ఉండేది కాదేమో ? సుమంగళిగా పోవాలనే నా కోరిక కూడా కాని మన కోరికలన్నీ మన ఇష్టానుసారం జరుగవు కదా? కోరికలనేవి అనుకొని ఆనందించవల్సిందే తప్ప అవి "తప్పక నెరవేరాలి" అని ఆశించకూడదు-" అంది-

"నీవు చెప్పినది నిజమే కాదనను కాని నేనాడు ఏ ఒక్క కోరిక కోరలేదు- కాని నేను కోరుకున్న ఒక్క కోరిక తీరని కోరికఅయింది-

"ప్చ్! కొందరి జీవితాలే అంత." నవ్వలేక నవ్వుతూ అంది.

రాజా ఇద్దరివంక పిచ్చిగా చూస్తూ మూగగా ఉండిపోయాడు.

" కొన్ని విషయాలు చెప్పటానికి సమయం కలసిరావాలి. సమయం కలసి వచ్చినప్పుడు చెప్తేనే చెప్పే విషయాలకు (సంఘటనలకు) అందం ఉంటుంది. నిజంగా యిన్నాళ్లు నాలో బద్దలవుతున్న అగ్నిపర్వతాన్ని నీకు కాని మరెవరికి చెప్పలేకపోయాను చిత్రమైన రహస్యం నీవద్ద దాచాను ఇప్పుడు నావ్యధ పోయినా తగ్గటానికి ఆ రహస్యం వెళ్లడించాలి. మౌనందాల్చి కొన్నిక్షణాలు, తిరిగి గాద్గదికంగా

" ప్రభా! చిత్రమైన జీవితాలలో ఒక్కొక్కసారి విచిత్రమైన సంఘటనలు తమాషాగా జరిగిపోతుంటాయి. అవి అలా ఎందుకు జరిగిపోతాయో చెప్పలేము. కొన్ని సంఘటనలు నీటిపై రాతలా అతిత్వరితంగా తుడుచుకుపోతుంటాయి, కాని కొన్ని బలమైన సంఘటనలు మనోపథంలో నిల్చిపోతాయి. ఒక బలమైన సంఘటనమునితో చిత్రంగా పరిచయం కావటం, పరిచయం బంధుత్వంకూడా మారటం. ......బంధుత్వంలోకూడా నీవు వరు

[19 వ పుట చూడండి]

## NOTICE

IN THE COURT OF THE ADDITIONAL JUDGE: CITY SMALL CAUSES: AT HYDERABAD.

S. C. No. 341 OF 1969.

Between :—

M/s. Super Enterprises ... Plaintiff.

AND

D. Narasim and another ... Defendants.

To

1) Sri D. Narasim, H. No. 1-400, Near Tolichowki, Hyderabad.
2) Sri N. Satyanarayana, H.No. 2/2 Tolichowki Hyderabad.

Plaintiffs have filed a suit in the above Court, against you for the recovery of the sum of Rs.87/- and the same is posted to 5—2—70 for your appearance. If you fail to appear in Court on the said date, the suit will be heard and decided exparte.

By Order.

Sri C. Prabhakara Rao, B.A., B.L.,
Advocate,
I-11-8, Chinna-tokatta,
Bowenpalli,
Secunderabad.

ధర్మవరం సిల్కుహౌస్

శుభవార్త

వివాహాదిశుభకార్యములకు మావద్ద ఖరీదుచేయు ప్రసిద్ధిగన్న ధర్మవరము, కంచీపురం, పట్టుచీరెలు, బెనారస్ చీరెలు, బెంగుళూరుపట్టు చీరెలు, నూలుచీరెలు సరసమయినధరలకు విక్రయించబడును

ఫోన్ నెం: 74085

ధర్మవరం సిల్కుహౌస్, జనరల్ బజార్
సికింద్రాబాద్

[11 వ పుట నుండి]

సకు నాకు సోదరికావటం తమాషాగా జరిగిపోయింది చెల్లీ! నిన్ను చూచిన నాడే వ్యక్తులను బోలిన వ్యక్తులుంటారని అనుకున్నాను షా స్వంతసోదరి, నీవు కవల లనుకోవచ్చు. సరిగ్గా నీ వయసులోనే ఇటువంటి విషమస్థితినే ఎదుర్కొనిఅబలయైఅమాయకంగా తన ప్రాణాలు గోల్పోయింది చెల్లాయి కరుణ. నిన్నటి సంఘటనతో గతించిన స్మృతులు మెదిలి మనసు భయకంపితమై నీవు అలఘూయిత్యానికి పాల్పడుతావేమోనని రాజీలో పరివర్తన గల్గింపచేసి నిన్ను సుమంగళిగా చూడాలనే ఆశతో వచ్చాను. కాని నా ఆశ అడియాసచేసావు." అంది.

ప్రభ నేత్రాలనుండి నీటిబిందువులు జారి చెక్కిళ్ళపై పడ్డాయి.

"అక్కా ఇంతరహస్యాన్ని దాచి ఎలాఉన్నావు? యిన్నాళ్ళూ నాకెందుకు చెప్పలేదు. చనిపోయిన నాసోదరి ప్రతిబింబం లోనైనా చూచుకుందామని ఆశించావు. కాని ఈ దౌర్భాగ్యురాలు నీ ఆశ అడియాస చేసింది" మాటలు తడబడ్డాయి. వదనంలో మునుపటి కళ చెదిరిపోయింది. రాజా ఇందిర దీనవాక్కులకు చలించి పోయాడు, అకస్మాత్తుగానే అతని మదిలో మెరుపువంటి యోచనతట్టింది అతే! గబగబ లోనికి నడిచాడు రాజా వెళ్ళటం ఎవరూ గమనించలేదు. కొన్ని క్షణాలు భారంగాగడిచాయి విలపిస్తున్న ఇందిర హఠాత్తుగాతలెత్తిఆశ్చర్యపోయింది.వికసించిన వదనంతో ప్రభసమీపంగా నిల్చున్నాడు రాజా అతని చేతుల మధ్య పచ్చని పసుపుత్రాడు మెరుస్తూ మాంగల్యం ధగధగమన్న వింతకాంతు లీనుతూంది. ప్రక్కనే పూలసజ్జలోని మల్లెలు సువాసనలు విరజిమ్ముతున్నాయి, కుంకుమ భరిణె, గాజులు వచ్చని పసుపు, గిన్నెలో... ..చక్కగా అమర్చి ఉన్నాయి.

రాజా వంక అందరూ చిత్రంగా చూస్తున్నారు

"ప్రభా భగవంతుని సాక్షిగా నీవే ఇకనా అర్ధాంగివి. నిత్యసుమంగళివి." అంటూ ప్రభమెడలో మాంగల్యం కట్టి, కుంకుమ తీసిఆమెనుదుటదిద్దాడు. పూలు జడలో తురిమి, పాదాలకు పచ్చని పసుపు స్వయంగా తనేరాసి, మెరిసేనేత్రాలతో ప్రభవంక చూచాడు. ప్రభ వదనంలో క్షణం మెరుపులాంటి కాంతి రేఖ మెరిసిమాయమైంది ఇందిర వదనం మాత్రం దివిటీలా తేజస్సుతో వెలిగిపోతూంది, ప్రభవంక ఎన్నిసార్లు చూచినా తనివి తీరటంలేదు తనలోని ఆనందం అణుచుకోలేక ప్రభదగ్గరిగా వచ్చి ఆమెను తన హృదయానికి గాఢంగా హత్తుకొని "చె...ల్లీ" అనురాగపు. ఝల్లులే వర్షించాయి. ప్రభకూడా పులకితురాలై సోదరినిల తలావెన వేసుకు పోయింది. రాజా కా దృశ్యంచూచి ఆనందబాష్పాలు జాలువారాయి జీవితంలో ఒక్క మంచి పనైనా చేసాను అదేచాలు ప్రభ సుమంగళిగా వేయేళ్లు కళకళలాడాలి" స్వగతంగా అనుకున్నాడు.

"రాజా ఎంతపనిచేసావు. నూరేళ్ళ వివాహబంధాన్ని ఎంత తేలకగా తేల్చావు? నేను జీవిస్తాననేనా నివీపని చేసినది? చెప్పు...... రాజా......... చెప్పు " నీరసంగా అంది ప్రభ.

ఇందిరకు మనసులో తృప్తిగాఉన్న పైకి "రాజా...... ఏమైనా త్వరపడ్డావు?" అంది,

"వాదినెగారు జన్మఎత్తిన ఏస్త్రీ అయిన తనజీవితం సుమంగళిగానే ముగియాలని కోరుకుంటుంది. ఆశిస్తుంది ప్రభమరణానికి నేనేబాధ్యుడిని కాబట్టి ......అంటూ ఆపి ప్రభవంక చూచాడు "అందుకని నందనవనంలాంటి నీ జీవితాన్నిచేజేతులాధ్వంసంచేసుకుంటావా? నీవు ఒక ఇంటివాడవై ముచ్చటగా ఉంటే నాకదేచాలు," తడారిన పెదవులను విప్పిఅంది

రాజీనేత్రాలలో రెండు నీటి బిందువులు మెరిసాయి.

"ప్రభా! నన్నెందుకిలా చిత్రహింస చేస్తావు? తెలిసో తెలియకో అజ్ఞానంలో ఎన్నో తప్పులు చేసాను, కాని చేసిన తప్పులు ఈనాటికైనా గుర్తించి పశ్చాత్తాపంతో దగ్ధమౌతున్నాను. ఎంతటి కసాయివానికైనా హృదయం ఉంటుంది ప్రభా... హృదయముంటుంది" గద్గదస్వరంతో అన్నాడు వింటున్న ప్రభనేత్రాలలో క్షణం దివ్యకాంతివెల్గి మాయమైంది హఠాత్తుగా అందమైన ప్రభవదనాన్ని నల్లటికారు మబ్బులా ప్రేతకళ అలుముకుంది శరీరం చల్లగా కాసాగింది అదిగమనించిన ఇందిర అదిరేఅధరాలతో "చెల్లీ" అంటూ పిలపించింది. సరోజప్రసాద్ లొక్కసారిగా దగ్గరికి వచ్చి "అమ్మా మమ్మిలను వదిలి ఏదూరతీరాలకు వెళ్తావమ్మా రోధించారు ప్రభకేవేమి విన్పించలేదు ఆమె నేత్రాలు రాజావంక జాలిగా చూస్తున్నాయి.

"రా.. జా! ఈ తుదిక్షణాలలో... ఈ అభాగ్యురాలికి... మహత్తరమైన వరాని... ప్రసాదించి... సుమంగళిగనే... పోయే భాగ్యాన్ని... కల్గింపచేసావు- మీరు జన్మలోనైనా...... ని అర్ధాంగిగా... నాకు సఖాన్ని ... కల్గించేలా... ఉండాలని" ఆయాసంతో మాటలు పూర్తిగా లేదు" ప్రభకంఠం యిక పెగిలి రాలేదు- మాటలురాని అచేతనవస్థలో రాజా వదనాన్ని తవ

[ 5వ పేజీ తరువాయి ]

యెక్కువవేస్తావు. చారు త్రాగా లాగే, పసుపువేసిన వేడినీళ్ళు త్రాగినట్లు వుంటుంది. అసలు నా అనుమానం నువ్వు చారు చేయాలంటే పిల్లవాడికోసం ఫ్లాస్కులో వుంచిన వేడినీళ్ళలో కొద్దిగా చారుపొడి పసుపు అవీవేసి నా ముఖాన కొడుతున్నావని."

"చాలులెండి! నేనేమి చేసినా మీకు నచ్చరు"

"అందుకనే, కొన్నాళ్ళపాటు, మీ అమ్మ దగ్గర వంటలో శిక్షణ పొంది రమ్మంటున్నది."

"నాకు వంటచేత కాకపోతే కదా వొకరిదగ్గర నేర్చుకోవడానికి"

"చాతయితే, నువ్వుచేసేవన్నీ అలా తగలడతాయేమి! ... పోనీ సుశీలదగ్గర కొన్నాళ్ళపాటు వంట చేయడం నేర్చుకోకూడదు!"

బాగుంది! పొరిగింటి పుల్లకూర రుచిఅని, సుశీల చేసిన జిలేబి మీకు బాగుంది. అలాగే ఆనంద్‌రావు రావుగారికి నేను చేసిన మైసూర్ పాకులు బాగున్నాయి. సుశీలకు వంటచేతకాదు, నాదగ్గర నేర్చుకోమని ఆనందరావుగారు అంటున్నారు. ఇప్పుడే మంటారు!

"ఏమిటి! సుశీలకు వంటచేత కాకపోవడమేమిటి! బాగాచేస్తుంది"

"అవునండి! ఇంట్లో వాళ్ళకు నచ్చదు. బయటవాళ్ళకు అవే అమృతం లాగా వుంటుంది" అంది సుశీల.

# కోళ్ళ పెంపకము - ఆరోగ్యకరమైన పరిసరములు

కోళ్ళు ఆరోగ్యముగా పెరుగుటకు వాటి పరిసర వాతావరణము ఎంతైనా ముఖ్యమైనది. కోళ్లు నివసించే పరిసర ప్రాంతములలో తేమ, బురద మొదలైనవి లేకుండా జాగ్రత్తపడాలి. దీనివలన ఈగలు, దోమలు వృద్ధిచెందకుండా కోళ్ళకు తగిన రక్షణ కలుగుతుంది.

కోళ్ళు నివసించుటకు నిర్మించబడిన గూళ్ళలో తగినంత వెలుతురు ప్రసరించునట్లు ఏర్పాటుచేయాలి. ఎక్కువ చలిగాను, ఎక్కువ వేడిగాను లేకుండా సమశీతోష్ణముగా వుండునట్లు కోళ్ళు నివసించే గూళ్ళలో తగిన ఏర్పాటు చేయాలి, కోళ్ళ ఆహారమును తినే పరోపజీవులను వాటి పరిసరములకు చేరకుండా జాగ్రత్త పడాలి. గూళ్ల లోపలి భాగములో చెమ్మ పట్టకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి.

పెంచేకోళ్లు ఎంత మంచి జాతికి చెందినవైనా, **వాటికి ఆరో**గ్యకరమైన పరిసరములను ఏర్పాటుచేయకపోయినట్లయితే అవి బాగా వృద్ధిచెందవు కోళ్ళను క్రిక్కిరిసినట్లు గూళ్లలో వుంచుటవలన అవి అనారోగ్యమునకు గురిఅగుటయేగాక చాలాకోళ్లు చచ్చిపోవచ్చును ముఖ్యముగా అటువంటి పరిసరములలో ఒకదానిలో ఒకటి పోట్లాడుటచే కొన్ని కోళ్ళు చచ్చిపోతాయి. ఇటువంటి పరిసరములలో పెట్టిన కోడిగ్రుడ్లుకూడా ఎక్కువ భాగము పాడైపోతాయి.

ప్రస్తుతము మన దేశములో కోళ్ళ పరిశ్రమ ఆధునిక పద్ధతులపై అభివృద్ధి చెందుతూంది కోళ్లపెంపకపు కేంద్రములలో వేలసంఖ్యలో కోళ్ళను పెంచుతూన్నారు. వీటికి అనువుగా ఆధునిక పద్ధతులల్లో అనేక సౌకర్యములు కలిగించబడుతూన్నాయి. తగినంత గాలి, వెలుతురు, వెచ్చదనము లభించునట్లు తగిన ఏర్పాట్లు చేయబడుతూన్నాయి. ఒకే గూటిలో ఎక్కువ కోళ్లను వుంచినప్పుడు వాటికి తగిన గాలి ధారాళముగా లభించాలి. ఆ విధముగా ఏర్పాటు లేకపోయినట్లయితే తేమవలన లోపలిగాలి అమోనియా వాయువుతోనిండి కోళ్ళకు హాని కలుగజేస్తుంది.

ఉత్తర హిందూదేశములో శీతకాలములో విపరీతమైన వేడిగాలులు వుండుటచే ఈ వాతావరణ పరిస్థితులకు అనుకూలముగా కోళ్ళు నివసించుటకు పొడిగావుండే మెత్తను ఏర్పాటు చేయాలి. ఈ మెత్త పొడిగా లేనప్పుడు కోళ్ళు సరిగా వృద్ధిచెందలేవు. అనుకూలమైన పరిస్థితులలో వాటిని పెంచనప్పుడు కోడిగ్రుడ్ల పరిమాణము, కోళ్ళ శరీర పరిమాణము బాగా తగ్గిపోతుంది.

దేశములో అనేక ప్రాంతములో కోళ్ళను లక్షల సంఖ్యలో పెంచుతూన్న కొలదీవాటిలో అంటువ్యాధులుకూడా బాగా వ్యాపిస్తూన్నాయి. వీటిని నిరోధించుటకు కోళ్ళను పెంచే పరిసరములలో ఆరోగ్యకరమైన పరిస్థితులను కల్పించాలి. కోళ్లు నివసించే గూళ్ళలోనికి ధారళముగా వెలుతురు, గాలి సోకునట్లు తగినచర్యలు తీసుకోవాలి.

(ఐ. సి. ఏ. ఆర్.)

పైకి అలియత్నం మీద వంచుకొని మృదువుగా చుంభించింది- రాజా ప్రభ శరీరాన్ని రెండు చేతులతో (బాహువులతో) చుట్టివేసి "ప్రభా" బిగ్గరగా అరిచాడు- ప్రభ నేత్రాలు ప్రశాంతంగా మూసుకున్నాయి- ఎర్రని అధరాలు తెల్లగా పాలిపోయాయి- శరీరం చల్లగా ఉంది- రాజా ఒక్కసారిగా అరిచి ప్రభ భౌతికదేహంపై పడి విలపించాడు!

సమాప్తం

# సినిమా

[12 వ పుట నుండి]

ఉన్నాయి. ముఖ్యంగా. ఎస్ వి. రంగారావు (లారీ డ్రయివరు పాత్ర) తొలిసారిగా ట్విస్టుచేస్తు పాడిన "విన్నారా విన్నారా" ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రంలో సినిమాల పిచ్చిగల అండాలమ్మగా గీతాంజలి అందించిన నటన ("శ్రీరంగరంగా"మానిరేజంతో) అద్భుతంగా ఉంది. జనాకర్షణకు గీతాంజలి ఒక హైలైట్ మనుషులుమారాలి' చిత్రంలో అఖిలభారత తారాపథాన్ని అందుకున్న శారద (పిచ్చిలక్ష్మి) పాత్ర పేరుకూడా ఈ చిత్రాకర్షణకు ఒక ప్రధానంశం అయినప్పటికీ దిక్కులేని సంబరాల రాంబాబును ప్రేమించి మౌనంగా పిచ్చిగా ఎంతో ఇష్టంగా తన ప్రేమను అతనికి వెల్లడించే పాత్రను శారద చాలా సమర్థంగా పోషించింది.

యీ చిత్రంలో తెలుగు అభిమాన నటులందరూ ఉన్నారు. రేలంగి సూర్యకాంతం జంట, గుమ్మడి హేమలత జంట, రావికొండలరావు రాధాకుమారి జంట, పద్మనాభం గీతాంజలి జంటతోపాటు ఎస్. వి. రంగారావు అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, శారద—చలం జంట కథకు సంపూర్ణమైన న్యాయం చేకూర్చారు. అందరు ప్రముఖులున్నప్పటికీ వారికోసం కథలో లేనిపోని పాత్ర ప్రాధాన్యాలు కల్పించకపోవడం ఒక విశేషం, ఆ నిగ్రహానికి నిర్మాతల్ని మెచ్చుకోవాలి.

కథ చాలా స్వల్పం. ఒక నాలుగిళ్ళ లోగిల్లో మెట్లక్రింద ఉంటూ దిక్కులేక నాలుగింట్లోనూ వారాలు చేసుకుంటూ అందరికీ పనులుచేసిపెడుతూ బ్రతుకుతున్న సంబరాల రాంబాబు పిచ్చివని సంబంధాలువచ్చి తిరిగిపోతున్న లక్ష్మి ప్రేమలో పడతాడు రాంబాబు మేలుకోరేవారల్లా గుమ్మడి, ఎస్. వి. రంగారావు, శారద, మిగతావారంతా కలిసి రాంబాబుమీద దొంగతనం నేరంకూడారుద్దుతారు చివరకు లక్ష్మి డ్రయివరు కలిసి నాటకమాడి రాంబాబు లక్షాధికారి కొడుకని అందర్నీ నమ్మిస్తారు అప్పుడు అందరూ రాంబాబును అందల మెక్కించిన ఘట్టం నిజంగా మధ్యతరగతి కుటుంబాల మనస్తత్వానికి సూటైన విమర్శ రాంబాబు చివరకు పరీక్షలు ప్యాసై అధికారియై లక్ష్మిని పెళ్ళిచేసుకుంటాడు. సన్నివేశబలముచిత్రీకరణ వైశిష్ట్యమూ గల యీ చిత్రంలో కనిపించని తాత పాత్ర ఒక విచిత్రత.

సంబరాలబాబు అందరినీ మెప్పించగలిగిన చిత్రంగా రూపొందడం తెలుగు చిత్రసీమలో ఒకకొత్తపరిణామమే అనవచ్చు ఇటువంటి చిత్రంలో హాస్యమూ, కరుణ రెండు పట్టాలుగా (కలిసిన పట్టాలుగా) ప్రయోగించడం కూడా క్రొత్త విశేషం.

"సంబరాలరాంబాబు" అతి ప్రధానమైన విశిష్ట చిత్రం,

## హిందీలో జరిగిన చిత్రం తీసేందుకు కొత్త సంస్థ

ఆంధ్రప్రదేశ్ లోని అడవుల్లో గల వన్యమృగ సంపదను వినియోగించుకొని హిందీలో రంగుల జంగిల్ చిత్రం తీయడానికి షికార్ అడ్వెంచర్స్ ప్రయివేటు లిమిటెడ్ అనే ఒక కొత్త సంస్థ వూనుకుంటున్నది. యీ సంస్థ తమ యీ అపురూప చిత్రాన్ని అక్టోబరులో ప్రారంభించి రెండేళ్ళలో పూర్తి చేస్తుందనీ దీనికి 33 లక్షల రూపాయల బడ్జెటు వేసుకున్నామని సంస్థ నిర్మాత శ్రీ సాలమన్ విలేకరుల గోష్టిలో తెలియజేసారు. యీ నిర్మాణ సంస్థ కార్యాలయం హైద్రాబాదులో ఉంటుంది. ఆదిలాబాదు. వరంగల్. ఖమ్మం, చిత్తూరు, విశాఖపట్టణం జిల్లాల్లోని అడవుల్లో కథను చిత్రీకరిస్తారు. దీనికి దర్శకుడు ఫిలింఇన్ స్టిట్యూట్ లో శిక్షణపొందివచ్చిన శ్రీ డి. ఎ. పి. మూర్తి. అందరూ కొత్తతారలు ఇందులో ఉంటారని మరో మూడు నెలల్లో అన్ని వివరాలు నిర్ణయమై పత్రికలవారికి తెలియజేయగలమనీ శ్రీ సాలమన్ వెల్లడించారు.

RATNAMS' N-OIL

(పైపూతకుకు మాత్రమే)

అంగసరముల బలహీనతచెంది చినదైనచో తిరిగి యధాప్రకారము అయి పూర్తిసౌఖ్యమనుభవించుటకు 50సం॥ ప్రఖ్యాతిగల స్పెషలురకము. అర్జంటు గుణమునకు రూ 25—00 లు, చిని సీసా రూ 10/—లు టపాఖర్చులు రూ 2/— లు పైకం పంపాలి.

డా॥ రత్నం సన్స్ (Estd 1904) మలకపేట బిల్డింగ్సు, ఆజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్—3 (ఆంధ్రప్రదేశ్)